పర్యాటక, యువజన సంక్షేమం
సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి
వారి కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వెలగపూడి

-----------------------------------------------

పత్రికా ప్రకటన

-----------------------------------------------

సింధునుఅభినందించిన
మంత్రి అవంతి

అమరావతి మార్చి 28:—
తొలిసారిగా స్విస్ ఓపెన్ టైటిల్  సాధించిన భారత బ్యాడ్మింటన్ స్టార్ క్రీడాకారిణి పీవీ సింధును
రాష్ట్ర క్రీడలు, పర్యాటక, సాంస్కృ
తిక, యువజనాభ్యుదయ శాఖ
మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు
(అవంతి)అభినందించారు. తెలుగుతేజంసింధు టైటిల్ సాధించడం ద్వారా
తెలుగుప్రజలందరూ ఎంతగానో
గర్వపడుతున్నారని ఆయన ఒక
ప్రకటనలో పేర్కొన్నారు.సింధుకు
శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె
మరెన్నో విజయాలు సాధించి
భారతదేశం కీర్తిని ప్రపంచవ్యాప్తంగా
చాటాలని అవంతి శ్రీనివాసరావు
ఆకాంక్షించారు.
సింధు సాధించిన విజయాలు తోటి
క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయ
న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో క్రీడా
రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత
ఇస్తున్నామని, రాష్ట్రంలో ప్రతిభగల
క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని
రకాలుగా చేయూత నిచ్చేందుకు
తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా
ఉంటుందని ఆయన తెలియ
జేశారు.

-----------------------------------------------

ప్రకటన జారీచేసినవారు:—
ప్రజాసంబంధాల అధికారి
పర్యాటక, యువజనాభ్యుదయం
సాంస్కృతిక, క్రీడలశాఖ మంత్రి
వారి కార్యాలయం

-----------------------------------------------